# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 29 అక్టోబర్ 2024


## ప్రజావాణి దరఖాస్తులకి ప్రాధాన్యం

### 86 దరఖాస్తుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : గ్రీవెన్స్ లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ధరణి సమస్యలు-30, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-14, పింఛన్లు-02, ఎంప్లాయ్మెంట్-01, రుణమాఫీ-03 ఇతర సమస్యలు 36 మొత్తం-86 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీ.సీ కమిషన్ పర్యటన

### నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్





మిగతా 4లో


## ప్రజావాణికి 66 ఫిర్యాదులు

- ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్




మిగతా 8లో


## విద్యా వైద్యం అందరికీ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సుమారు7 కోట్లతో బోరంచ ఎత్తిపోతల పథకం పనులకు ప్రారంభోత్సవం - 6కోట్లతో మర్పల్లి బ్రిడ్జి మంజూరు చేసి నిర్మిస్తాం - అర్హత ఉన్న ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు

: వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా






మిగతా 5లో


## దళారులను నమ్మి మోసపోవద్దు

మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు




మిగతా 8లో

# బాల్యవివాహాల రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

## –ఆలూరులో బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) ః బాల్యవివాహాల రహిత సమాజంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా బాలల సంక్షేమాధికారి విజయలక్ష్మి, ఆలూరు మాజీ సర్పంచ్ విజయలక్ష్మినర్సింలు అన్నారు. ఆశ్రిత ఎన్జీవో ఆధ్వర్యంలో, అశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పర్వతాలు, మాధవ్‌రెడ్డి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామంలోని బాల్యవివాహాల రహిత భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బాల్యవివాహాల నిరోధక చట్టం ఏర్పడి 18ఏళ్లు అవుతుందని నేటికి బాల్యవివాహాలు జరగడం దూరదృష్టకరమన్నారు. బాల్యవివాహాల నిర్మూలన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలతో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. బాల్యవివాహాలు జరిగినట్లు తెలిస్తే చైల్డ్‌లైన్ సర్వీస్, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. 14ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే కార్మికశాఖ, హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలన్నారు. 18ఏళ్లలోపు పిల్లలు ప్రమాదాకరమైన పనుల్లో ఉన్నట్లయితే 1098 దృష్టికి తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంత్‌రాములు, ఆలూరు మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, అశ్రిత సంస్థ సభ్యులు ఉమమహేశ్వరి, రాధిక, దశరథ్, మహేశ్, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్థులు ఉన్నారు.

# విద్యార్థులు గెలుపోటములను ఆనందంగా స్వీకరించాలి

## –ఎంజేపీటీ మియాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి.నరసింహ

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) ః విద్యార్థులు గెలుపోటములను ఆనందంగా స్వీకరించాలని ఎంజేపీటీ మియాపూర్ పాఠశాల ప్రిన్సిపాల్ జి.నరసింహ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరుగుతున్న బాలికల జిల్లాస్థాయి క్రీడోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎంజేపీటీ మియాపూర్ పాఠశాల ప్రిన్సిపల్ నరసింహ హాజరయ్యారు. విద్యార్థులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు ఆటలు స్పిరిట్‌తో ఆడాలని, ఓడిన,గెలిచిన ఆనందంగా స్వీకరించాలన్నారు. విద్యార్థి జీవితంలో క్రీడలు చాలా అవసరమన్నారు. క్రీడల్లో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం కాలబైరవవాస్టకం నృత్యాన్ని ప్రిన్సిపల్ డైరెక్షన్ చేసి ప్రదర్శింపజేశారు. ఇబ్రహీంపట్నం ప్రిన్సిపాల్ సోని ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈపోటీల్లో 17పాఠశాలల విద్యార్థులు, 17కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## షాబాద్‌లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 28 ) : బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు షాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల సభ్యత్వ ప్రబారి వికారాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వినయ్,లంబడి రాజు,రాజేష్, ప్రశాంత్,విజయ్,అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూదాన్ భూములను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 28): కందుకూరు మండలం తిమ్మాపూర్‌లో గల భూదాన్ భూములను మండల రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తిమ్మాపూర్ రెవెన్యూ పరిధిలోని 197,444,453,454,455,573,574,575 సర్వేనంబర్‌లలో భూదాన్ భూములు క్రయవిక్రయాలలో అవకతవకలు జరిగాయని వార్తా పత్రికలలో వచ్చిన సందర్భంగా సోమవారం తాహసీల్దార్ కె.గోపాల్, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. మండల సర్వేయర్, ఆర్‌ఐ ద్వారా ధృవీకరించబడిన రికార్డులను ప్రభుత్వానికి సమర్పించడం జరగుతుందని తాహసీల్దార్ పేర్కొన్నారు. అవకతవకలు జరినట్లయితే ఎఫ్‌ఐఆర్‌ను సమక్రమంగా నమోదు చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సీతారాం, ఎస్.పరశరామ్, ఆర్‌ఐ గిరిలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఆర్డీవోగా ఎన్.ఆర్. సరిత

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 28) : షాద్‌నగర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎన్.ఆర్. సరితను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ ఆర్డీవోగా పనిచేస్తున్న డి. వెంకట మాధవరావును మహబూబాబాద్ డీఆర్‌వోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# టీ కన్సల్ట్‌తో స్త్రైపుల్ జాయింట్ వెంచర్ అగ్రిమెంట్

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలుగు వారి టెక్నాలజీ సత్తాను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు టీ కన్సల్ట్‌కు అంకురార్పణ చేసిన సంస్థ చైర్మన్ సందీప్ మఖ్తల మరో ప్రముఖ సంస్థకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆవిష్కరణల కేంద్రం టీ హబ్‌లో రూపుదిద్దుకొని హెచ్ఆర్ సేవల రంగంలో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న డేవర్క్స్ సంస్థతో టీకన్సల్ట్ జాయింట్ వెంచర్ అగ్రిమెంట్ కు ఓకే చెప్పేశారు. ఈ మేరకు టీ హబ్ వేదికగా నేడు జరిగిన కార్యక్రమంలో ఒప్పందం కుదిరింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ కేంద్రంగా గుర్తింపు పొందిన టీ హబ్ కేంద్రంగా ఉన్న డేవర్క్స్ సొల్యూషన్స్ ద్వారా ద్వారా మానవ వనరుల నిర్వహణ (హెచ్ఆర్ సొల్యూషన్స్)కు సంబంధించి స్త్రైపుల్ సాఫ్ట్‌వేర్ ను రూపొందించారు. కృత్రిమ మేథ ద్వారా ఫేషి యల్ రికగ్నిషన్ విధానంలో హాజరను ఆటోమేటిక్‌గా ట్రాకింగ్ చేయడం, వేతనాల చెల్లింపును సమన్వయం చేయడంలో ఈ సాఫ్ట్‌వేర్ ఎంతో విభిన్నతతో పని చేస్తుంది. మానవ వనరుల డేటాను ఇటు ఉద్యోగి అటు సంస్థ పరంగా సరైన రీతిలో సమన్వయం చేసేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ ద్వారా సేవలు అందిస్తుంది. %ఝుఝు% ప్లాట్‌ఫాం కేంద్రంగా పనిచేసే ఆ సాఫ్ట్‌వేర్ అన్ని రంగాల యొక్క మావన వనరుల నిర్వహణ సవాళ్లను అధిగమించేలా రూపొందించబడింది. ప్రత్యేకమైన బృందం ద్వారా నిరంతరం సేవలు అందిస్తూ తన ప్రత్యేకతను కలిగి ఉంది. ఇంతటి ప్రత్యేకతను కలిగిన స్త్రైపుల్ సాఫ్ట్‌వేర్ తన సేవలు అందించేందుకు సరైన అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో టీ కన్సల్ట్ తెలుగు టెక్నాలజీ ఆవిష్కరణలకు అందిస్తున్న మద్దతు, ప్రోత్సాహం గుర్తించి టీ కన్సల్ట్ చైర్మన్ సందీప్ మఖ్తలను స్త్రైపుల్ సంస్థ ప్రతినిధులు సహకరించి తమ ఆలోచనలు పంచుకున్నారు. తెలుగు ఆవిష్కరణలకు, టెలుగు టెక్కీలకు అండగా ఉండేందుకు, అంతర్జాతీయ స్తాయిలో వారికి అవకాశాల కల్పన చేసేందుకు టీ కన్సల్ట్‌ను ప్రారంభించిన విధానాన్ని పేర్కొన్న సందీప్ మఖ్తల స్త్రైపుల్ కు అవకాశాల కల్పనకు అంగీకరించారు.

## మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బీజేఎంసీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి, బండ్ల గూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటికి అంకం శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నారని కొనియాడారు. అలాంటి నాయకుడు నిండు నూరేళ్లు ప్రజల మధ్య సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వివరించారు.

## విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం సంతోషంగా ఉంది : మున్సిపల్ బిజెపి ఇన్చార్జి వాసుదేవ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 28) విద్యార్థుల మధ్య తన పుట్టినరోజును జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని శంకర్పల్లి మున్సిపల్ బిజెపి ఇంచార్జ్ వాసుదేవ్ అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా శంకర్పల్లి ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు వాటర్ బబుల్స్ మరియు కుర్చీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధి కోసం ఎన్నో కోట్ల రూపాయలను ఖర్చుపెడుతుందని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని కోరారు. పేద విద్యార్థుల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రెడిమిక్స్ క్లస్టర్లను తొలగించాలి

## – ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరిన స్థానిక కాలనీవాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 28) : ప్రజలకు నిరంతరం ఇబ్బంది కలిగిస్తున్న రెడిమిక్స్ క్లస్టర్లను తొలగించాలని హాల్ మార్క్ విసినియా, మై హోమ్ అవతార్ కాలనీలవాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని తెలిపారు. అంతేకాకుండా స్థానికంగా రోడ్డు నిర్మాణం, మై హోం అవతార్ జంక్షన్‌లో సిగ్నల్ ఏర్పాటు విషయంలోనూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్, రామకృష్ణారెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు సోమవారం నాడు సదాశివపేట మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు 9 లక్షల 80 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యానికి గురై దవఖాన ఖర్చులు పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు వారికి ఈ సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గత 2014 నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని మరియు పట్టణాల్లోని పేద ప్రజలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తము అలుపెరగకుండా ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నందుకు శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారికి మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మాధవరెడ్డి, సుధాకర్, అల్లం లలిత, సత్యనారాయణ, రాములు, మాజీ సర్పంచులు నవీన్ కుమార్, లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, హరిపొద్దీన్, నాగేష్ కుమార్, శేఖర్, సలావుద్దీన్, దశరథ్, కరుణాకర్, సత్యమ్, సంగన్న, డైరెక్టర్ విట్టల్ రెడ్డి, నాయకులు రాజశేఖర్రెడ్డి, నర్సింలు, యాదయ్య, శ్రీశైలం, జానిమియా, రాందాస్, రవికుమార్, సర్వేశ్వర్, యాదగౌడ్, శంభు ప్రసాద్, మనోహర్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెరుగుదలపై అవగాహన సదస్సు

మద్దూర్/మేజర్ న్యూస్ : భూగర్భ జలాల పెరుగుదలపై మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో సోమవారం జిల్లా భూగర్భ జల శాఖ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రైతులకు పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జల జిల్లా అధికారి నాగరాజు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు భూగర్భ జలాలను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సదస్సు ప ట్ల భూగర్భ జల నిర్వహణ అభివృద్ధి పై గ్రామ రైతులకు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. భూగర్భ జల అభివృద్ధికి ఇంకుడు గుంతలు, ఫామ్ పండ్స్, రాక్ ఫిల్ డ్యాములు, కంటూర్ డ్యాములు, నిర్మించుకోవాలని సూచించారు. రైతులు వల్ కి అడ్డంగా దుక్కులు చేసుకోవాలని రైతులకు సూచించారు. అంతకుముందు గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ పౌజియ, సీనియర్ అసిస్టెంట్ స్వరూప, రాజ్ కమల్ రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం ప్రసూన లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశం, ఆంజనేయులు, నరసింహులు, నాగేందర్, సుభాషిని తోపాటు, దాన్ ఫౌండేషన్ సభ్యులు, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

మేజర్ న్యూస్,నంగునూర్: పెండింగ్ లో ఉన్న అన్ని డీఎలను ఏరియర్స్ తో సహా చెల్లించి వెంటనే పీఆర్సీ ని ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నంగునూరు మండల తహసీల్దార్ సరిత కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నంగునూరు మండల శాఖ అధ్యక్షులు పయ్యావుల జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు చెల్లిస్తారని ఆశా పడ్డామని తెలిపారు. విద్యారంగంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఉపాధ్యాయులు పది నెలలకు పైగా ఎదురు చూపులే మిగిలాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ఉపాధ్యాయులకు న్యాయపరంగా రావాల్సిన అయిదు డీఏ లను జీపీఎఫ్ ,మెడికల్, సరెండర్ బిల్లులు ,పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, జీతాలకు సంబంధించిన సప్లమెంటరీ



బిల్లులు అన్ని పెండింగ్ లో పెట్టడం వలన ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తపస్ నంగునూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముంద్రాతి రాములు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో నిర్వీర్యం చేసేలా రూపొందించిన జీవో నెంబర్ 25 వెంటనే రద్దుచేసి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను నిలిపివేయాలని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్, రాగుల వీరారెడ్డి, విజయ్ కుమార్, వెంకటేశం, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎంఎల్సీ ఓటరు నమోదు దరఖాస్తు పత్రాల అందజేత



మేజర్ న్యూస్,నంగునూర్: ఉపాధ్యాయ ఎంఎల్సీ ఓటరు నమోదు పూర్తి చేసిన దరఖాస్తు పత్రాలను సోమవారం మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డికి పీఆర్టీయూ నాయకులు అందజేశారు. పీఆర్టీయూ నంగునూరు మండల అధ్యక్షులు ఎర్ర పార్థసారథి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్తపల్లి రవి లు మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలలు,ఆదర్శ పాఠశాల, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, కేజీబీవీ లలో పనిచేస్తున్న మొత్తం 130 మంది బోధన సిబ్బంది ఓటు నమోదు పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కన్యాలాల్ , సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి , నగేశ్ , రాజిరెడ్డి, రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ



కోహెడ మేజర్ న్యూస్ : ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణా కార్యక్రమం మండలంలోని, సిఎస్సి ఫర్టిలైజర్ షాప్ ప్రొప్రైటర్ మానాల సాయిబాబు రైతు సేవా కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు, పురుగు మందులు విచక్షణా రహితంగా వాడడం వలన నేల, గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతుకు నికర ఆదాయం తగ్గిపోయిందన్నారు. కావున ప్రస్తుత పరిస్థితులపై రైతులు అవగాహన కలిగియుండి రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సిఫారసు మేరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి బాల్ రెడ్డి,ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇట్టి రెడ్డి రాజిరెడ్డి, దయ్యాల రాజు,తాడిచెట్టి రాజు,కోతి రాజయ్య, గుడిపల్లి రాజేష్ , రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట.కమలాకర్ రెడ్డి



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఆరేటి.బాలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్యం చేయించుకోలేక సోమవారం రోజున మరణించినట్లు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఏం.డి . సాయద్ మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జడ్పీటీసి బరిలో మద్దెల రాజయ్య



మిరుదొడ్డి,మేజర్ న్యూస్: రాబోయే స్థానిక ఎన్నికల్లో మిరుదొడ్డి మండల జడ్పీటిసి గా ఎన్నికల బరిలో ఉంటానని మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మద్దెల రాజయ్య సోమవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాలలో ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సహాయ సహకారాల తో ఎన్నికల్లో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. పార్టీ టికెట్ రాకున్నా స్వతంత్ర అభ్యర్థిగా నైన పోటీ చేస్తానని అన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి అమలు చేయనిచో ప్రజా క్షేత్రంలో ఎండగడుతానని అన్నారు.

# మద్దూర్ నూతన తహసిల్దార్‌గా ఎండి ఎజీ రహీం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల నూతన తహసిల్దార్ గా ఎండి ఏజీ రహీం సోమవారం బాధ్యతలు చేపట్టారు. మద్దూర్ తహసిల్దార్ గా విధులు నిర్వర్తించిన సంజీవ్ కుమార్ దుబ్బాక మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ రహీం మాట్లాడుతూ తాను ఖమ్మం జిల్లా వైరా మండల్ నయాబ్ తహసీల్దారుగా విధులు నిర్వర్తించి ప్రమోషన్ పై తహసిల్దార్ గా మద్దూరు మండలానికి రావడం జరిగిందన్నారు. మండలంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మండల ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు సహకరించి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# ఓటును సద్వినియోగం చేసుకోవాలి

## ఏం ఎల్ సి అభ్యర్థి రాఘవేందర్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణా రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతున్న రాఘవేందర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎం. ఎల్. సి. అభ్యర్థి స్థానానికి పోటీచేస్తున్నట్లు సోమవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ప్రతి విద్యావేత్త ఖచ్చితంగా తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అర్హులైన పట్టభద్రులందరు ఓటును సద్వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుణ్ణి చూసి ఓటు వేయాలన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మాయ మాటలు చెప్పే నాయకుల మాటలు నమ్మరాదని అన్నారు.

# బోరంచ ఎత్తిపోతల తో మనూరు ,రేగోడు మండలాలు సస్యశ్యామలం

**● దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి. ● రూ.430.50 లక్షలతో నిర్మించనున్న లక్షలతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం రెండు ఫీల్డ్ గ్రావిటి మెయిన్స్ కి శంకుస్థాపన. ● గ్రావిటీ మెయిల్ ద్వారా మనూరు మండలంలో 2900 ఎకరాలకు సాగునీరు. ● రూ.259 లక్షలతో నిర్మించనున్న గ్రావిటీ మెయిన్ ద్వారా రేగోడు మండలంలో 500 ఎకరాలకు సాగు నీరు. ● ఆరు మాసల్లో పనులు పూర్తి చేసి చెరువులు నింపాలి. ● బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...మారుమూల నారాయణఖేడ్ నియోజకవర్గం బోరంచ లో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా రేగోడు మనూర్ మండలాలు సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహన్నారు. సోమవారం బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లతో





కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోరంచలో మొదటగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంపీ సురేష్ షట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు జిల్లాలోని ప్రధాన దేవాలయమైన బోరంచ నల్ల పోచమ్మ దేవాలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మంజీరా నదిపై ఆలయ సమీపంలో నిర్మించనున్న బోరంచ ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెన్స్ కు మంత్రి శంకుస్థాపన చేశారు . రూ.430.50 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా మనూరు మండలంలో బోరంచ, టి లింగంపల్లి, తాటిపల్లి, సింధు గ్రామాలలో చెరువులు నింపడం ద్వారా 2900 ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. రు.259 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా రేగోడు మండలంలోని రేగోడు, చౌటుపల్లి, మరుపల్లి, కొత్వాలపల్లి గ్రామాలలో చెరువులు నిండింపడం ద్వారా సుమారు 500 ఎకరాలకు సాగునీరందరున్నట్లు తెలిపారు.అనంతరం పంపు హౌస్ ను పరిశీలించి మోటర్ స్విచ్ ఆన్ చేసారు.ఈ రెండు ఫీల్డ్ మెయిన్ గ్రావిటీల ద్వారా 3400 ఎకరాలకు సాగునీరు అంది ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు.ఇక్కడి పొలాలకు తగినంత నీరు అందడంతో స్థానిక రైతులకు బంగారు పంటలు పండే అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పరిధి గ్రామాల ప్రజలు , రైతుల ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దుహదపడుతుందని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని మంత్రి తెలిపారు. ఎత్తిపోతల పథకం నిర్మాణం ద్వారా ఈ ప్రాంత వ్యవసాయ పద్ధతులు మెరుగుపడతాయి, దీంతో రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. తద్వారా రైతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంత్రి తెలిపారు.బోరంచ ఎత్తిపోతల పథకం ద్వారా పంటలకు తగినంత నీరు అందుతుందని స్థానిక రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు రైతులకు పంటల సాగులో ఎప్పటికప్పుడు నీటిని అందించేలా సహకరిస్తుంది. ముఖ్యంగా, వర్షాభావంతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు ఇది రక్షణ కల్పించే ఒక పెద్ద మార్గం అవుతుంది.ఈ కార్యక్రమం పాల్గొన్న రైతులు ఈ పథకం ద్వారా పంటలకు నీటి లభ్యత పెరగడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చునని రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోకచక్రవర్తి, డి ఎస్ పి వెంకట్ రెడ్డి, డిఈ జలెందర్, ఏ ఈ విధ్యావతి, తహసీల్దార్ వెంకట స్వామి, ఈఈ విజయ కుమార్, నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పత్తి కొలుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**రెవిన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ల అధికారులతో కలెక్టర్ సమీక్ష**

సంగారెడ్డి మీటింగ్ న్యూస్ ప్రతినిధి.... జిల్లాలో వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ సమావేశం మందిరంలో రెవెన్యూ వ్యవసాయ ,మార్కెటింగ్ శాఖల అధికారులతో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో 3.51 లక్షల ఎకరాల లో పత్తి పంట సాగు జరిగింది అన్నారు. పండించిన పత్తి పంటను ఏ ఇ ఓ లు తప్పనిసరిగా క్రాఫ్ బుకింగ్ చేయాలన్నారు. వెంటనే జిల్లాలో ఎంపిక చేసిన అన్ని జిన్నింగ్ మిల్లల్లో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి అన్నారు. ఏర్పాటచేసిన ప్రతీసెంటర్లో ఇంటర్ నెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు. జిమ్మింగ్ మిల్లుల వద్ద లారీల పార్కింగ్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పత్తి లారీలు త్వరగా ఖాళీ చేసి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) కి త్వరిత గతిన తరలిం చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ,



వ్యవసాయ, మార్కెట్ శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీ లు చేయాలనీ ఆదేశించారు.జిమ్మింగ్ మిల్లులయాజమాన్యం లారీలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలి. జిన్నింగ్ మిల్లుల ఏరియా సదాశివపేట లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ , మార్కెట్ శాఖ అధికారులుపాల్గొన్నారు.

# బీ.సీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 30 న సంగారెడ్డి జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు. సంగారెడ్డి, మెదక్ ,సిద్దిపేట ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 30న సంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా, ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ల వద్ద సరిపడా సిబ్బందిని, అవసరమైన స్టేషనరీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అభిప్రాయాలు




తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు, ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. సన్నాహక సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశుగణన పథకాల రూపకల్పనకు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి రైతులకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్ ను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.దఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు 4 నెలలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారని ఈ సేకరణలో పశువులతో పాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్ల వివరాలను కూడా సేకరిస్తారని అన్నారు. పశుగణన పూర్తయిన తర్వాత వాటి సంఖ్య ఆధారంగా వ్యాక్సిన్లు, సబ్సిడీ దాన మరియు ఇతర పథకాల రూపకల్పన ప్రభుత్వానికి సులభంగా అవుతుందన్నారు.ప్రతి ఒక్కరు వారికి వద్దకు వచ్చే పశుగణన అధికారులకు వారి వద్ద గల పశువుల వివరాలను సంపూర్ణంగా అందించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్.జగత్ కుమార్ రెడ్డి, పశు వర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 19 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## - రక్తదానం మరొకరికి ప్రాణదానం - రక్తదాన శిబిరంలో 62 యూనిట్ల రక్తం సేకరణ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రోజున పోలీస్ కమిషనర్ కార్యాలయం గ్రీవెన్స్ హాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని పోలీస్ కమిషనర్ అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది ప్రజలు యువకులు పాల్గొని రక్తదానం చేయడ%శీ% జరిగిందన్నారు. విధినిర్వహణలో అమరులైన పోలీసు వీరులను సమాజం ఎప్పుడూ గుర్తుకు ఉంచుకుంటుందని తెలిపారు, అమ-రవీరుల అడుగుజాడల్లో నడచి వారి యొక్క ఆశయ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు, రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు కాపాడవచ్చని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అందించడం గొప్పతనమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మ నిస్తుందని అన్నారు. ఒక్క రక్తదానంతోనే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయడం సాధ్యమవుతుందన్నారు, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. కులమత భేదం లేనిది, కృత్రిమంగా తయారు చేయలేనిది కాబట్టే రక్తానికి వున్న విలువ చాలగొప్పదన్నారు. రక్తాన్ని దానం చేసి రక్త ప్రధాతలుగా నిలవండి అన్నారు. రక్తదానం చేసిన పోలీస్ అధికారులు సిబ్బంది మరియు యువకులను అభినందించారు. ఏ జిల్లాలో లేని విధంగా సిద్దిపేట జిల్లాలో ఒక గ్రూప్ ఏర్పాటు చేసుకుని ఆపదలో ఉన్నవారికి పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతినిత్యం ఎవరో ఒకరు రక్తం దానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 62 యూనిట్ల రక్తం సేకరించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు కు అందజేయడం




జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, చేర్యాల సిఐ శ్రీను, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ప్రసాద్, ధరణి కుమార్, రాజేష్, విష్ణు ప్రసాద్, మరియు ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పట్టణ యువకులు తదితరు తదితరులు పాల్గొనీ రక్తదానం చేయడం జరిగింది. ఇంచార్జ్ డిఎంహెచ్వో ఆనంద్, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ శ్రావణి, మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యం అందరికీ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## : వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: విద్యా వైద్యం ప్రజలందరికీ అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం రేగోడు మండలం టి .లింగంపల్లి లో ఏర్పాటు చేసిన సభా వేదికపై మంత్రి మాట్లాడుతూ రాజకీయ నేతకు ప్రాంత ప్రీతి, అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం ఉండాలని అన్నారు. సుమారు ఏడు కోట్ల నిధులతో పైప్ లైన్ ద్వారా బోరంచ ఎత్తిపోతల పథకాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయ-ణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి తో కలిసి ఎత్తిపోతల పథకం పనులకు బోరంచ లో మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం లింగంపల్లి లో సభా వేదికపై మాట్లాడుతూ బోరంచ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు40-45వేల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు. బోరంచ నుండి కొత్వాల్ పల్లి



వరకు నాలుగు నెలల్లో సాగు నీరు అందిస్తామని రైతులకు బరోసానిచ్చారు. అజ్జమర్రి వంతెనకు 70 కోట్లు,నర్సింగ్ కాలేజ్ కు 40 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. రహదారుల పై జరిగే ప్రమాదాల దృష్ట్యా ప్రతి 30-35 కిలోమీటర్ల దూరం తేడాతో ఒక ట్రామ సెంటర్ ఉండేట్లు ఏర్పాట్లు గాను కంకోల్, జోగిపేట, నిజాంపేట లో ట్రామ సెంటర్లను నిర్మిస్తామన్నారు. వైద్య మరియు విద్యకు ప్రాముఖ్యాన్ని ఇచ్చిన ప్రభుత్వం అంటే కేవలం కాంగ్రెస్ వళ్ళనే అయిందన్నారు. వట్పల్లి లో 30పడకల ఆసుపత్రి 12 కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ 30 పడకల ఆసుపత్రి 6 మండలలాకు చేరువలో ఉంటుందన్నారు. కుల గణన చేసిన తర్వాతే ఈ సంక్షేమ పథకాలందిస్తామన్నారు. ఈ కులగణన ద్వారా సామాజిక స్థితి గతులు తెలుస్తాయని ఈ ప్రతి సామాజిక వర్గంలో ఉన్నా స్థితి గతుల ఆధారంగానే అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. దళితులలో అసమానత్వం,సామాజిక అసమానతలు విద్య, ఉద్యోగ సమాన హక్కులను కల్పిస్తామన్నారు. అంతే కాకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించిన వెంటనే



అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని గుర్తు చేశారు. 10 వేల పై చిలుకు ఉపాధ్యాయ పోస్టులు, సుమారు 8 వేల నర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక ముందురానున్న సర్పంచ్, ఎంపిపి, జడ్పీటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవాఅన్నారు. ప్రతి కార్యకర్త ఏ గ్రూపు రాజకీయాలు చేయకుండా అందరం కుటుంబ సభ్యులాగా ఈ ఎన్నికల్లో కూడా విజయానికి సహకరించాలని పిలుపునిచ్చారు. మర్పల్లి బ్రిడ్జికి 6 కోట్ల నిధులను మంజూరు చేసి నిర్మిస్తాం అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డివో రమాదేవి, తహసీల్దార్ నరేష్, ఎంపిడివో సీతారావమ్మ,డాక్టర్ వికాస్, పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మాజీ జడ్పీటిసి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, పిఎసిఎస్ డైరెక్టర్లు నాగేందర్ రావు కులకర్ణి, శివాజీ రావు, మాజీ జెడ్పీటిసిలు రాజేందర్ పాటిల్ రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు మన్నే విజయభాస్కర్ సంగమేశ్వర్, నర్సింలు, మాజీ ఎంపిటిసి గాండ్ల నర్సింలు, అనిత రామా గౌడ్, నాయకులు శ్రీధర్ గుప్తా, ఫాజిల్, లక్ష్మణ్, హామీదొద్దిన్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 30 న ప్రజాభిప్రాయ సేకరణ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈనెల 30 న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల కమిషన్ (బిసి) బృందం స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆసక్తి కలిగిన సిద్దిపేట జిల్లాలోని రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు హాజరై తమ అభిప్రాయాలను కమిషన్ ముందు ఉంచాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల కమిషన్ బృందం పర్యటించి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ పార్టీలు, సంఘాలు , ప్రజల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నదని తెలిపారు. ఈ బృందం 30న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డిలోని జిల్లా కలెక్టరేట్ లో కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి మరియు బీసీ వెల్ఫేర్ కమిషనర్ తో కూడిన సభ్యుల బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నదని తెలిపారు. అభిప్రాయాలను తెలియజేయాలనుకునేవారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా కమిషన్ కు అందజేయాలని సూచించారు. నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. తమ అభ్యర్థనలకు బలం చేకూర్చేలా వారు తమ వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్షాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొనవచ్చునని తెలిపారు.

# టీఎస్ జెయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా బాపురెడ్డి ఎన్నిక



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం సోమవారం శివాన్ భవ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ నాయకులు బాపురెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి నేషనల్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షులు ఎన్. పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు ముఖ్యఅతిథులు హాజరయ్యారు. సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులందరికి ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే జర్నలిస్టుల నుంచి ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. మన కోసం మనం, జనం కోసం మనంగా జర్నలిస్ట్ లు పని చేయాలని పురుషోత్తం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షునిగా చింతలపల్లి బాపురెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో పది రోజులలో పూర్తి స్థాయి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా బాపు రెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జాతీయ, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ జెయు జిల్లా నాయకులు కొత్తపల్లి రాజేందర్, గుడి భాను ప్రకాష్, గుడిసె ప్రభు, బచ్చని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి



చేర్యాల, మేజర్ న్యూస్ : రైతు భరోసను వెంటనే విడుదల చేయాలనీ కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి ఏ ఓ రహమాన్ కు వినతి పత్రం సోమవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల వరకు రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు .వెంటనే రైతు భరోసా రైతులకు అందించాలని కోరారు.సన్నా వడ్లతో పాటు దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి,, బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, కత్తుల నరసింహారెడ్డి, అత్తిని కుమారు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తున్న నల్ల మట్టి టిప్పర్లను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

చేర్యాల ,మేజర్ న్యూస్ : ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా నల్ల మట్టిని చెరువులో నుండి తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ రవాణా చేయుచున్న టిప్పర్లను , ఒక హిటాచి ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కడవేర్గు గ్రామ శివారులో సోమవారం రోజున చెరువులో నుండి నల్ల మట్టిని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తవ్వి తీసుకుని వెళ్లి అక్రమ రవాణా చేస్తున్న ఆరుట్ల బాబు, గ్రామం కడవేర్గు, రేపాక వెంకటేష్, నివాసం కొండపాక, తూర్పాటి రాజు, నివాసం కొండపాక పై ముగ్గురు కలిసి టి ఎస్ 08 యూ ఈ-2715, టి ఎస్ 12 యు ఈ - 3888, రెండు టిప్పర్లు, ఒక హిటాచి వాహనాలలో అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి పట్టుకున్నారు.చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, చేర్యాల ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం



సంగారెడ్డి మేజర్ న్యూస్... స్థానిక టీఎన్జీవోస్ భవనం సంగారెడ్డి యందు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు ఎండి జావేద్ అలీ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి విశిష్ట అతిథులు మరియు ముఖ్య అతిథులుగారాష్ట్ర సంఘం అధ్యక్షులు జగదీశ్వర్ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ అన్న గారువిచ్చేయడం జరిగింది.రాష్ట్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ డి ఏ ను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈమధ్య జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలన్నింటినీ సానుకూలంగా విని వాటన్నింటినీ త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేయడం జరిగింది. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉద్యోగులందరికీ త్వరలోనే పరిష్కారం లభిస్తుందని తెలియజేయడం జరిగింది. అలాగే పెండింగ్ లో ఉన్న బకాయిలన్నింటినీత్వరలోనే చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గౌరవ అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలియజేయడం జరిగింది. అలాగే కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ అన్న మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఉద్యోగులకు ఎలాంటి కష్టం వచ్చినా టి ఎన్జీవోస్ కేంద్ర సంఘం అండగా ఉంటుందని వారు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే వసతి కూడా సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలోనే మంచి పరిష్కార మార్గాన్ని ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.టీఎన్జీవోస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి జావేద్ అలీ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే కేంద్ర సంఘం ఎలాంటి పిలుపునిచ్చిన సంగారెడ్డి జిల్లా ఉద్యోగులందరూ ముందుండి కేంద్ర సంఘానికి అండగా ఉంటారని సంగారెడ్డి జిల్లా పక్షాన తెలియజేయడం జరిగింది. టిఎన్జీవోస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వి.రవి మాట్లాడుతూ ఉద్యోగులందరూ కలిసికట్టుగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అలాగే ప్రభుత్వం ఎలాంటి పథకాన్ని ప్రారంభించిన ఉద్యోగులందరూ సమిష్టి కృషితో దానిని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

పాపన్నపేట మేజర్ న్యూస్: మండల పరిధిలో నెలకు 5 చొప్పున రోడ్డు ప్రమాదాలు... ఆత్మహత్యలు జరుగుతున్నాయని, వీటి నివారణ కు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా ఎస్పీ. ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు... పోలీస్ స్టేషన్ పర్యవేక్షణలో భాగంగా సోమవారం నాడు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి.. పలు రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో 60. 2023లో 54..... 2024 అక్టోబర్ వరకు 47 . రోడ్డు ప్రమాదాలు ఆత్మహత్యలకు సంబంధించిన కేసులు నమోదు అయ్యాయన్నారు... ఆత్మహత్యలు.. నీటి ప్రమాదాలు తగ్గించడానికి .. ఏడుపాయల ప్రాంతంలో ప్రత్యేక పోలీసులను రద్దీగా ఉన్న రోజులలో కేటాయిస్తామన్నారు... ముఖ్యంగా నది పరివాహక క్షేత్రంలో నీటి ప్రమాదాలు వివరించడానికి... పోలీస్ శాఖ.. నీటిపారుదల శాఖ.. రెవెన్యూ శాఖతో...



సమన్వయం చేసి ప్రత్యేక గజఈ తగాలతో పాటు .. అందుబాటులో బోట్ ఉండే విధంగా ప్రణాళికలు చేస్తున్నామన్నారు... ప్రతి ఏటా తనిఖీలో భాగంగానే తా నా లు తనిఖీ చేసి గత మూడు సంవత్సరాల క్రైమ్ రేటు పరిశీలించి క్రైమ్. తగ్గే విధంగా సిబ్బందికి తగు సూచనలు చేస్తామన్నారు.. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ ఏ ఎస్ ఐ సంగన్న. సిబ్బంది నర్సింలు.. భాగ్యలక్ష్మి నాగలక్ష్మి.. హఫీజ్ నర్సింలు, కృష్ణ, మధు ,ప్రవీణ్ ,శివ పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి ఘనంగా సన్మానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ సిద్దాపూర్ కాలనీలోని ఉర్దూ మీడియం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి

## ఎన్.శంకర్, మండల విద్యాధికారి

పదవి విరమణ పొందిన మహమ్మద్ అశ్వాక్ ను సన్మానించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పదవీవిరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపి నాయక్ మరియు ఎంఆర్సి స్టాఫ్ నాగరాణి, అక్బర్, సిఆర్పి రాజేశ్వర్, లక్ష్మణ్ ,స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 993 లో భూమి అన్యక్రాంతం

## తహసిల్దార్‌కి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు



అమీన్ పూర్ మున్సిపాలిటీ బీరంగూడ లో సర్వేనెంబర్ 993 లో భూమి అన్యక్రాంతమైన భూములను ప్రభుత్వము స్వాధీనపరుచుకోవాలని తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సుమారు 6 ఎకరాలు గల ఈ ప్రభుత్వ భూమిలో కొంత భాగము దళారులు భవనాలు భవనాలు కట్టి విక్రయించడం జరుగుతుంది ఇంతకుముందు ప్రభుత్వ అధికారులు ఇట్టి స్థలంలో ఇది ప్రభుత్వ స్థలము అని బోర్డు పాతడం జరిగింది అట్టి బోర్డును దళారులు తొలగించి భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ విషయమై తహసిల్దార్ కి క్లుప్తంగా వివరించడం జరిగింది తహసిల్దార్ సానుకూలంగా స్పందించి తగిన కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందులో అమీన్ పూర్ మున్సిపాలిటీ ఐఎన్టి అధ్యక్షులు జి శశిధర్ రెడ్డి , భ్రమరాంబిక మల్లికార్జున టెంపుల్ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, కౌన్సిలర్లు మున్నా, విజయ్, మరియు కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు మహేష్ కుమ్మరి & దండు రమేష్ యాదవ్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేసిన ఏడిఏ మరియు ఏవో



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో మరియు ఇతర ఫర్టిలైజర్ షాపులను సోమవారం నాడు మండల ఏడిఏ సత్యనారాయణ మరియు ఏవో సారిక కలిసి ఫర్టిలైజర్ షాపులను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు పలు రికార్డులను పరిశీలించారు రైతులకు మందులను ఎంఆర్ఎఫ్ ధరకే విక్రయించాలని తెలిపారు అధిక ధరలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు అదేవిధంగా రైతు మందులు కనుగోలు చేసేటప్పుడు బిల్లు కంపల్సరీ ఇవ్వాలని తెలిపారు

# పారిశుద్ధ్య సమస్య పరిష్కారం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో పారిశుద్ధ్య సమస్యతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారని తెలుసుకున్న ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి సమస్యను మున్సిపల్ అధికారులకు విన్నవించారు.ఈ మేరకు బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాలకు అనుగుణంగా పారిశుద్ధ్య సిబ్బంది వార్డులోని మురుగు కాలువల్లో నిలువ ఉన్న చెత్తాచెదారాలను తొలగించి శుభ్రం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన అధికారులకు కాంగ్రెస్ నాయకులు పి.లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది, స్థానికులు గోపీ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మద్దూరు/మేజర్ న్యూస్ : ప్రమాదవశాత్తు శరీరానికి నిప్పు అంటుకొని గాయాలపాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో చోటుచేసుకుంది. మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం వల్లంపట్ల గ్రామానికి చెందిన తంగనపల్లి కృష్ణమూర్తి 63 తపాలా శాఖలో జిడిఎస్ గా పనిచేస్తున్నాడు. దీంతోపాటు పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఈనెల 23న తపాల శాఖ పనులతో పాటు పెయింటింగ్ పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చాడు. చేతులకు పెయింటింగ్ అంటడంతో టర్పెంట్ ఆయిల్ తో పెయింటింగ్ కడగడానికి చేతులకు రుద్దుకోవడం జరిగింది. తనకు బీడీ తాగడం అలవాటు ఉండగా అదే సమయంలో అగ్గిపుల్లతో బీడీని అంటించే క్రమంలో చేతులతోపాటు శరీరానికి నిప్పు అంటుకుంది. తన చిన్న కుమారుడు తంగనపల్లి భువనచంద్ర దుప్పటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాడు. తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తి సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా ఈరోజు ఉదయం చికిత్స పొందుతున్న మృతి చెందినట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు. మృతుని భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



# స్థలం పరిశీలన



అమీన్ పూర్ మేజర్ న్యూస్...అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన స్థలాలను స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించిన అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి . పాఠశాలకు రెండు ఎకరాలు, పోలీస్ స్టేషన్ కు రెండు ఎకరాలు, మున్సిపల్ కార్యాలయానికి రెండు ఎకరాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. నూతన కార్యాలయాల నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, తహసిల్దార్ రాధా, సీఐ నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బోయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యూనస్, గ్రామస్తులు గాలి గిరి,కొల్లూరు యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

# మంగళంపల్లి జనార్ధన్ మృతి సీపీఐకి తీరని లోటు



చేర్యాల ,మేజర్ న్యూస్ : బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగళంపల్లి జనార్ధన్ (70) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని జనార్దన్ నివాసంలో మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో చిన్నతనంలోనే చేరి నీతి నిజాయితీ గల నిస్వార్థ కమ్యూనిస్టు నాయకుడిగా పీడిత ప్రజల పక్షాన ఎర్ర జెండా పోరాటాలు నిర్వహించారనీ అన్నారు. జనగామ జిల్లా, నియోజకవర్గానికి అనేక సేవలందించిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ జనార్ధన్ అని ఆయన సేవలను కొనియాడారు. వారి మృతి కార్మిక ఉద్యమాలకు తీరనిలోటని, తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కొమురవేల్లి, ధూల్మిట్ట మండల కార్యదర్శులు కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నర్సింహ చారి, సురేందర్, రాజు, మల్లేశం, రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి : తూప్రాన్ సిఐ రంగాకృష్ణ

తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ సర్కిల్ పరిధి లో గల ధతార్ పల్లి గ్రామా శివారు లో చేగుంట మండలం చెట్ల తిమ్మాయిపల్లి మరియు దాతార్పల్లి బార్డర్ లోని అడవిలో సుమారు 40 మంది వ్యక్తులు డబ్బులు పెట్టి ఆట ఆడుతున్నారని సమాచారం రావడం తో తూప్రాన్ ,సీఐ రంగా కృష్ణ, అద్వర్యం లో డబ్బులు పెట్టి ఆడుతున్న వారి పై దాడులు చేయగా సుమారు 12 మంది వ్యక్తులు దొరికినారు. ఇంకా సుమారు 25 నుండి 30 మంది వ్యక్తులు పారిపోయారు. దొరికిన వారి నుండి 6 బైక్ లు మరియు 6 సెల్ ఫోన్ లు మరియు 24,900/- రూపాయలు స్వాదినపర్చుకున్నారు. చిత్తూ బొత్తు ఆట ను తూప్రాన్ కి చెందిన సద్దాం తో పాటు మరికొందరు వ్యక్తులు ఆడిస్తున్నారు అని పక్క సమాచారం రావడంతో. చిత్తు బొత్తు ఆట ను ఆడుతున్న వ్యక్తుల ల పై కేసు చేశామని. అట్టి వ్యక్తుల పై త్వరలోనే రౌడిషీట్ లు ఓపెన్ చేస్తాము అనే సీఐ హెచ్చరించారు. తూప్రాన్ సర్కిల్ పరిధి లో ఎవరైనా కూడా ఇలాంటి ఆట లు ఆడటానికి ప్రోత్సహించోద్దు ఒకవేళ ఎవరైనా ఇలాంటి ఆటలు ఆడినా, ప్రోత్సహించిన వారి పై కటినంగా చర్య లు తీసుకుంటామని తూప్రాన్ సీఐ రంగ కృష్ణ హెచ్చరించారు.

# మూఢ నమ్మకాలపై అవగాహన

**- అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన,**

**- ఎస్సై మహమ్మద్ గౌస్,**

**- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,**

కొల్చారం మేజర్ న్యూస్ :అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మహమ్మద్ గౌస్ , సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై గౌస్ ,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్



మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తార సింగ్ , ప్రిన్సిపల్స్ పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల సమస్యకు బి జె పి నాయకుడి చొరవతో పరిష్కారం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలోని పెన్షన్దారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న స్థానిక సంఘ సేవకులు, బి జె పి మున్సిపల్ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి పెద్ద మనసు చాటుతూ అండగా నిలిచారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మున్సిపల్ తాత్కాలిక కార్యాలయావరణలో పడిగాపులు పడుతున్న పెన్షన్ దారుల సమస్యలను పోస్ట్ ఆఫీస్ అధికారులకు విన్నవించి సమస్య పరిష్కరించాలన్నారు. పోస్ట్ ఆఫీస్ అధికారులు సర్వర్ ప్రాబ్లం ఏర్పడుతుందని, సిగ్నల్స్ సరిగా లేవని చెప్పడంతో వెంటనే స్పందించిన ఆనంద్ కృష్ణారెడ్డి సొంత ఖర్చులతో ఆఫీసులో నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. వెంటనే అధికారులు పెన్షన్ దారులకు సకాలంలో పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నారు. పెద్ద మనసు చాటుతూ అండగా నిలిచిన కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు.

# బోరంచ ఎత్తిపోతలతో బీడు భూములు సస్యశ్యామలం



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనుర్ మండల పరిధిలోని బొరంచ గ్రామంలో సోమవారం నల్లపోచమ్మ అమ్మవారిని ముందుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బోరాంచ గ్రామంలోని సంగమేశ్వర ఆలయం వద్ద ఉన్న నల్ల పోచమ్మ ఎత్తిపోతల పథకం వద్ద ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా రేగోడు మనూర్ మండలాల్లోని బీడు భూములు సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ మరియు గ్రామ పెద్దలు మంత్రి కి బోరాంచ గ్రామ చుట్టూ పక్కన గ్రామలకు కేంద్రంగా ఉంటూది మరియు నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తులకు మరియు గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని మరియు సంఘమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్ నీ ఏర్పాటుచేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కి కోరడంతో మంత్రి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల లోకేష్ రెడ్డి మరియు నారాయణఖే నియోజకవర్గ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బోరంచ గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సామాజిక మరియు ఆర్థిక సర్వే పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..సామాజిక మరియు ఆర్థిక సర్వే ద్వారా వివిధ వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నమోదులు చేసేందుకు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సామాజిక ఆర్థిక సర్వే, నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియపై సమగ్ర అవగాహనకలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేయాలని తెలిపారు. పర్యవేక్షకులకు మాస్టర్ ట్రైనరులతో శిక్షణా కార్యక్రమం అనంతరం, తదుపరి పర్యవేక్షకులు మండల స్థాయిలో సర్వే లో పాల్గొననున్న ఎన్యూమరేటర్లుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియ నిర్వహణకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో.150 మందికి ఒక బ్లాక్ చొప్పున ఏర్పాటు చేశామని ఈ సర్వే ప్రక్రియ నవంబర్ 25 వరకు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి, , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...పశుగణన కార్యక్రమం పై సమగ్ర సమాచారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్ కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు.పశుగణన సమాచారం సేకరణ కొరకు మెదక్ జిల్లాలో 21 డాక్టర్లు, ఉండగా, 81 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారుపశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుదరణ కార్యక్రమాన్ని పశు




సంరక్షణ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు పక్షులు తదితర 16 జాతులు వివరాలు మరియు వాటి జాతి లింగం వయసు వివరాలు ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్ లో భారత్ పశుదాన్ యందు నమోదు చేస్తారని చెప్పారు.పశువులు సంపదలతో పాటు రైతు పేరు ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్ డిజిటల్లైజేషన్ ద్వారా పోర్టర్లో నమోదు చేస్తారని తెలిపారు.సర్వే చేపట్టిన ఇంటికి గుర్తుగా ఒక స్టిక్కర్ అతికించడం జరుగుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య మండల పశువైద్యాధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు ఎ.మాణయ్య



అందోల్ మేజర్ న్యూస్ : చెకుముకి పోటీలకు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులకు ప్రోత్సహించాలని జిల్లా పీఆర్టీయూ అధ్యక్షుడు ఎ.మాణయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 2024 చెకుముఖీ పోటీల గొడ పత్రికను సోమవారం జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆయన చేతుల మీదుగా అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు, విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుటలో భాగంగా నిర్వహిస్తున్న చెకుముఖీ సైన్స్ టాలేంట్ టెస్ట్ను జనవిజ్ఞాన వేదిక వారు నిర్వహించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలకు ఎక్కువ సంఖ్యలో హజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రొత్సహించాలన్నారు. అనంతరం జేవీవీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలయ్య, సాయితేజలు మాట్లాడుతూ జేవీవీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఈ చెకుముఖీ సైన్స్ టాలేంట్ టేస్టను నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పోటీలను దశల వారీగా నిర్వహిస్తామన్నారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఎస్.నరోత్తమ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో చెకుముఖీ పోటీలలో మండల పరిధిలోని విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెకుముఖీ పోటీలకు ఎంపికై మండలానికి తగిన గుర్తింపును తీసుకొచ్చారని, ఈ సారి కూడా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో చెకుముఖీ పోటీలను నిర్వహిస్తున్నామని, గతంలో మాదిరిగానే ఈ సారి కూడా ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చెకుముఖీ సైన్స్ టాలేంట్ టేస్ట్ పరీక్ష నిర్వహకులు మహేష్ కుమార చారీ, వీరేశంలు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు త్రినాథ్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంజ్యానాయక్, అనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రమేష్, అమత, సరిత, కిషన్, లక్ష్మణ్, విష్ణువర్ధన్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఐఏఎస్ అధికారులకు ఘన సన్మానం

**మెదక్ లో ఘనంగా సన్మానించిన కలెక్టర్ రాహుల్ రాజ్**

**మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ అధికారులు తూప్రాన్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ సంస్థలను పనీ తీరుపై అవగాహన కల్పించుకొనుటకు వచ్చి వారి పర్యటనను ముగించుకొని సోమవారం వెళ్తున్నందున. వారికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మెదక్లో జరిగిన సమావేశ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మరియు కమిషనర్ కాజా మొయిజుద్దీన్ పాల్గొని ట్రైనీ ఐఏఎస్,ఐపీఎస్,ఐఫ్ఎస్ అధికారులకు కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా శాలువా మరియు మెమోటిస్ తో వీడ్కోలు పలకడం జరిగింది.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**



పాపన్నపేట మేజర్ న్యూస్: రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఎల్లాపూర్, పొడ్చన్ పల్లి తండా, గాంధారిపల్లి, కొడుపాక, శేరిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ....జిల్లాల్లో ఇప్పటి వరకు 473 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు.కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు.ప్రతి రైతు ధైర్యంగా ఉండాలన్నారు.గత ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు.ఇది ప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్త, పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

# టపాసుల షాపులకు అనుమతులు తప్పనిసరి

**సిఐ ఏ.గంగాధర్**



జిన్నారం మేజర్ న్యూస్:దీపావళి పండుగ నేపథ్యంలో టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లో అనుమతి తీసుకోవాలని బొల్లారం మున్సిపల్ సిఐ ఏ. గ ం గా ధ ర్ సూచించారు.షాపులను ఏర్పాటు చేసే నిర్వాహకులు సబ్ డివిజన్ అధికారి నుంచి లేదా స్థానిక పోలీసుల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసినట్లయితే ఎక్స్ ప్లోజీవ్ 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఖాళీ ప్రదేశాలు జనావాసాలకు దూరంగా స్థల యజమానుల నుండి ఎన్ఓసి సర్టిఫికెట్ పొంది ఏర్పాటు చేయాలన్నారు. టపాకాయల దుకాణాల వద్ద ఫైర్ సేఫ్టీ సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఇబ్బందులు కలిగిస్తే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.